**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం



వరంగల్

సోమవారం 23 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం

## పీసీసీ చీఫ్ నిర్ణయం వెనుక

# పెద్ద ప్లాన్

### పార్టీ బాట పట్టనున్న మంత్రులు





**హైదరాబాద్**

ప్రజా ప్రభుత్వంగా చాటుకుంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్? ఇప్పుడు పార్టీ బాట పట్టనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా పార్టీ కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను తెలుసుకోవాలని నిర్ణయించిన పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్?. ముఖ్యమంత్రి, మంత్రులంతా గాంధీభవన్‌కు రావాలని తాజాగా ప్రతిపాదించారు.ప్రభుత్వమంటే సచివాలయం, అసెంబ్లీ.. ముఖ్యమంత్రి, మంత్రులే కాదని ప్రభుత్వంలో పార్టీ కూడా ఓ భాగమని చెప్పాలనుకున్న పీసీసీ చీఫ్.. నెలకొకసారైనా సీఎం రేవంత్‌రెడ్డి గాంధీభవన్‌లో అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.. అదేవిధంగా మంత్రులు కూడా వారానికి రెండుసార్లు పార్టీ క్యాడర్ కష్టనష్టాలు తెలుసుకునే విధంగా గాంధీభవన్‌కు రావాలని సూచించారు. పీసీసీ చీఫ్ ప్రతిపాదనకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఇకపై మంత్రులు వారం వారం గాంధీభవన్‌లో ప్రత్యక్షం కావడం తప్పనిసరిగా మారింది.వాస్తవానికి ప్రజా ప్రభుత్వంగా తొలి నుంచి చెబుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్.. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజా భవన్‌లో ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టింది. తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క వంటి వారు కొద్దిరోజులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమ బాధ్యతలను ఆ తర్వాత ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి అప్పగించారు.ఈ కార్యక్రమం -మిగతా2లో

# సింగరేణి కార్మికులకు ఇచ్చింది బోనస్ కాదు.. బోగస్

- కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుంది
- పండుగ వేళ.. ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోంది
- ప్రతి కార్మికుడికి 3.70 లక్షల రూపాయలు రావాలి
- కానీ కేవలం 796 కోట్ల రూపాయలు మాత్రమే కార్మికులకు పంచుతున్నారు.'
- సింగరేణి ప్రాంతంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కార్మిక లోకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బహుమానమా ఇది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్**

నిన్న సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చింది దసరా బోనస్ కాదు అది బోగస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని మండిపడ్డారు. పండుగ వేళ.. ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడారు. సింగరేణి లాభాల బోనస్ అంతా బోగస్‌గా మారిపోయిందని అన్నారు. ప్రతి సింగరేణి కార్మికుడు కనీసం లక్షా 80వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ' సింగరేణి నికర లాభం రూ.4701 కోట్లలో.. న్యాయంగా 33 శాతం వాటా 1,551 కోట్లు కావాలి.. ప్రతి కార్మికుడికి 3.70 లక్షల రూపాయలు రావాలి. కానీ కేవలం 796 కోట్ల రూపాయలు మాత్రమే కార్మికులకు పంచుతున్నారు.' అని వివరించారు. ఇస్తే మొత్తంగా లాభాల్లో వాటా ఇవ్వాలి, లేకపోతే మేము ఇచ్చేది కేవలం 16.9% మాత్రమే అని ఒప్పుకోవాలని సూచించారు. కానీ 33% అంటూ - మిగతా2లో

# పీసీసీ చీఫ్ నిర్ణయం వెనుక పెద్ద ప్లాన్..

-మొదటి పేజ తరువాయి

ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుండగా, మంత్రులను ఇన్‌వాల్వ్ చేస్తూ? వారిని గాంధీభవన్ రప్పించే ప్లాన్ చేశారు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్. కొద్ది రోజుల క్రితం వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నా? ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదు. కానీ, పార్టీలో తన మార్క్ చాటుకోవాలనే ప్రయత్నంతో మహేశ్‌కుమార్ గౌడ్ కొత్త స్కీమ్‌కు తెరతీశారా? అన్న చర్చ జరుగుతోంది.పార్టీ కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాలని పీసీసీ చీఫ్ నిర్ణయించడంతో సీఎం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటున్నారు. ప్రజాభవన్‌లో మంగళ, శుక్రవారాలు జరుగుతుండగా.. గాంధీభవన్‌లో బుధ, శుక్రవారాల్లో మంత్రులు అందుబాటులో ఉండేలా నిర్ణయించినట్లు చెబుతున్నారు. దీంతో మంత్రులకు విడతల వారీగా గాంధీభవన్ డ్యూటీ వేస్తారని చెబుతున్నారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద ప్లానే ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పదేళ్ల అధికారంలో కొనసాగాలంటే కార్యకర్తలను ప్రోత్సహించాల్సి వుందన్న ఆలోచనే ఈ కార్యక్రమానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇదే సమయంలో పక్క రాష్ట్రంలో ప్రతి రోజూ ప్రజల నుంచి మంత్రులు ఫిర్యాదులు స్వీకరిస్తుండటం కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆకర్షించిందని అంటున్నారు.మరోవైపు రాష్ట్రంలో ఎంఐఎం వంటి చిన్న పార్టీలు సైతం తమ ఎమ్మెల్యేలను పార్టీ కార్యాలయంలో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని? అందువల్లే ఎంఐఎం పార్టీ పాతబస్తీలో పాతుకుపోయిందని ప్రచారం ఉంది. ఇవన్నీ గమనించే రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి రావాల్సిందిగా పీసీసీ చీఫ్ ప్రతిపాదించారంటున్నారు. ఇక సీఎం కూడా ఓకే చెప్పడంతో వచ్చే వారమే ఈ కార్యక్రమం మొదలయ్యే అవకాశం ఉందంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నా? కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అసలే కాంగ్రెస్‌లో నేతల తాకిడి ఎక్కువ? వారి కోరికలకు అడ్డూ అదుపు ఉండే పరిస్థితి లేదంటున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రులను పార్టీ కార్యాలయానికి రప్పించడం ద్వారా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలకు దీటుగా తయారు చేయాలనే ప్లాన్ కనిపిస్తున్నా? సీనియర్ నేతల తాకిడి ఎక్కువగా ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఈ కార్యక్రమం సవాల్‌గానే చెబుతున్నారు. మరి ఈ సవాల్‌ను ఆ పార్టీ యంత్రాంగం ఎలా అధిగమిస్తుందనేది చూడాల్సివుంటుంది. మొత్తానికి నయా పీసీసీ చీఫ్ స్ట్రాటజీ ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# ప్రజలకు భారం కానున్న కరెంట్

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే సిలిండర్ అమలు చేస్తోంది. రుణ మాఫీ చేసింది. దసరాకు రైతుభరోసా ఇచ్చే ఆలోచనలో ఉంది. అయితే తొలిసారి ప్రజలకు షాక్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. విద్యుత్ చార్జీలు పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో విద్యుత్ చార్జీలు పెరుగుతాయా అంటే అవుననే అంటున్నాయి విద్యుత్ పంపిణీ సంస్థలు. తమకు ఇప్పటికే భారీగా లోటు ఉందని, ఈ నేపథ్యంలో చార్జీలు పెంచక తప్పదని పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో 1,200 కోట్లు పూడ్చుకోవడానికి చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదించాయి. గృహ విద్యుత్ 300 యూనిట్లు దాటితే స్థిర చార్జీ కిలోవాట్‌కు రూ.40 పెంచాలని కోరాయి. 2024?25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికను విద్యుత్ నియంత్రణ మండలికి సమర్పించాయి. మొత్త మూడు కేటగిరీల్లో విద్యుత్ చార్జీలను సవరించాలని ప్రతిపాదించాయి.తెలంగాణలో ఉత్తర, దక్షిణ డిస్కంలు ఈ ఏడాది తమ ఆదాయ, వ్యవయాల మధ్య ఉన్న లోటును వెల్లడించాయి. రెండు డిస్కంలకు కలిసి రూ.14,222 కోట్ల లోటు ఉందని అంచనా వేశాయి. ఈ



మొత్తం లోటులో రూ.13,022 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో సమకూర్చాలని కోరాయి. అవి పోగా మిగిలిన రూ.1,200 కోట్లుచార్జీల పెంపుద్వారా పూడ్చుకోవాలని ప్రతిపాదించాయి. అయితే భారం పేద, మధ్య తరగతి గృహ వినియోగదారులపై పడే అవకాశం లేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గృహ విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటితే.. కిలోవాట్‌కు స్థిర చార్జీ రూ.10 వసూలు చేస్తున్నారు. అయితే ఆ మొత్తాన్ని మరో రూ.40 పెంచి రూ.50 వసూలుకు అనుమతి ఇవ్వాలని డిస్కంలు ప్రతిపాదించాయి.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్‌ను అర్హులకు ఉచితంగా ఇస్తోంది. ఇక 299 యూనిట్ల విద్యుత్ వాడే మధ్య తరగతి వారికి కూడా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా 300 యూనిట్లు దాటినవారిపైనే భారం వేయాలని డిస్కంలు ప్రతిపాదించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.30 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 300 యూనిట్లకుపైగా విద్యుత్ వినియోగించే గృహ వినియోగదా రులు కేవలం 20 శాతమే. వారిపై మాత్రమే భారం పడే అవకాశం ఉందని తెలుస్తోంది. మిగతా 80 శాతం వినియోగ దారులపై ఎలాంటి భారం ఉండదని డిస్కంలు చెబుతున్నా యి. డిస్కంల ప్రతిపాదనపై రాష్ట్రంలో కనీసం మూడుచోట్ల బహిరంగ చర్చ చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతనే చార్జీల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత చార్జీల సవరణ అమలులోకి వస్తుంది. ఈ మొత్త ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మూడు నెలలు పట్టే అవకాశం ఉంది.

# డాక్టర్ రాజయ్య కమిటీతో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రజా ఆరోగ్య పరిస్థితుల అధ్యయనం కోసం పార్టీ తరఫున నియమించిన త్రిసభ్య కమిటీతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, సమస్యలను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌తో మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య నేతృత్వంలో కమిటీని నియమించిన విషయం తెలిసిందే. త్రిసభ్య కమిటీ నేటి నుంచే కార్యాచరణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. గాంధీ హాస్పిటల్‌లో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. గాంధీతో పాటు రాష్ట్రంలోని పలు హాస్పిటళ్లను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనుంది.



## మృతులకు నివాళులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మికుడు ఇలాసాగరం రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారిని మరియు ఐనవోలు మండలం లింగమోరి గూడెం గ్రామానికి చెందిన బుర్ర శ్రీహరి సతీమణి సరిత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకొని ఎంజీఎం మార్చురీ వద్దకి వెళ్లి వారి పార్థివ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వీరి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన మాజి మంత్రి



**దేవరుప్పుల సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండల కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అప్పిడి సోమారెడ్డి (85) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, సీనియర్ నాయకులు మరాఠీ మల్లేష్, తాల్లపెళ్ళి యాదగిరి, బిళ్ల యాదవరెడ్డి, మరాఠీ క్రిష్ణ, చింత పరుశరాములు, గాదారి శ్రీకాంత్, తదితరులున్నారు.

## బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు వినాయకుడి ప్రసాదం అందజేత



**దేవరుప్పుల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున గజానన మండలి కమిటీ సభ్యులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత 9 సంవత్సరాలుగా కమిటీకి విగ్రహ దాతగా నిలిచిన శ్రీకాంత్ కు కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదంను వారికి అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకపు శ్రీనివాస్, చంద్రగిరి సంపత్, కారుపోతులసత్తయ్య, దూడల అరవింద్, పెదగోని రాజు,బబ్బూరినాగరాజు,కారుపోతుల సందీప్, కారుపోతుల నరేష్ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**వర్ధన్నపేట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఇటీవల చనిపోయిన కుటుంబా సభ్యులను పరామర్శకు వచ్చిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ని ఈ సందర్భంగా వారిని మండలంలోని ముఖ్య కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ సహోదర్ రెడ్డి, రాష్ట్రనాయకులు శోభన్ బాబు, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి, మాజీ ఎనుమముల మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగెందర్, మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దుగ్యాల జ్యోతి మాధవరావు, మాజీ సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల సురేష్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు భూక్యా తిరుపతి, రైతు కన్వీనర్ శ్రీపాది వేమనచారి,



సీనియర్ నాయకులు మల్యాల భద్రయ్య, పిట్టల రాజు, తంగెళ్ళ భాస్కర్, మాజీ వార్డు సభ్యులు బాతు వెంకన్న, జాడ కుమారస్వామి పాల్గొన్నారు...

# సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి ,సెప్టెంబర్22 :**
భూపాలపల్లి పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల 2004 టి2006 విద్యా సంవత్సరానికి చెందిన సీ ఈ సీ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం స్థానిక బి ఆర్ ఎస్ భవన్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బిలుగు రాజేశ్వర్ ప్రిన్సిపాల్ నరసింహస్వామి డైరెక్టర్లు బానోతు బాలునాయక్, రెడ్డి రవీందర్, సురేష్ ,భాను ప్రకాష్ అధ్యాపకుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 20 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు నేడు వివిధ స్థాయిలలో పనిచేస్తూ ఉంటూ వారి విలువైన సమయాన్ని ఆత్మీయ సమ్మేళనం కోసం కేటాయించారు. అధ్యాపకులకు పూల బొకేలు ,మెమెంటోలు అందజేస్తూ శాలువాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన నాట్యం ,డాన్సులు అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమాన్ని 40 రోజులుగా 80 మంది విద్యార్థిని విద్యార్థులను



కోఆర్డినేషన్ చేసిన బానోత్ రాజ్ కుమార్ ,నారా సత్యనారాయణ, కూనమల్ల తిరుపతి, జిల్లాల తిరుపతి ,బుర్ర స్రవంతి తదితరులు చివరకు విజయవంతం చేశారు. వీరిని కరస్పాండెంట్, డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు శాలువాలతో సత్కరించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో చెర్వుల్లో శిఖం భూ ఆక్రమణ, అక్రమ కట్టడాలను తొలగించాలి

**-తుడుందెబ్బ,డిమాండ్.**

**కొత్తగూడ సెప్టెంబర్22(ప్రజాజ్యోతి) :**
మహబూబాబాద్ జిల్లా లోని ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ,గంగారం,గూడూరు,బయ్యారం లలో ఉండబడిన చెరువుల శిఖం భూములను ఆక్రమణ చేసి ఇటుక బట్టీలు వ్యవసాయ భూములు గా వినియోగిస్తున్న వారిపై అధికారులు వాటి పైన విచారణ చేపట్టాలని అదేవిధంగా చెరువు పరిసర శిఖం భూమిలో ఇళ్ల నిర్మాణలు జరిగాయని అక్రమంగా చెర్వు లో నిర్మించిన ఇళ్లను తొలగించి చెరువులను కాపాడటం కోసం చెరువుల నిర్మాణం చేసిన నాటి నక్షలను వెలికి తీసి ఆయా నక్షల ప్రకారం చెర్వు ల సరిహద్దులను నిర్ధారించి చెర్వు లో



అక్రమార్కులు ఆక్రమణ చేసిన భూములను పరిరక్షించి దానికింద ఉన్న ఆయకట్టు దారులకు న్యాయం చేయాలని ఆక్రమణలకు కారుకులైన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ని శిక్షించాలని షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టం అమలు లో ఉందని వలస వాదుల అధీనం లో ఆదివాసుల భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని చట్టానికి విరుద్ధంగా వారి వద్ద ఉన్న భూములను తిరిగి ఆదివాసీలకు ఇప్పించాలని అదే గాక ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి గిర్జనేతరులు బహుళ అంతస్థులు నిర్మించుకొని ఆదివాసుల హక్కులకు విఘాతం కల్గిస్తున్నారని తక్షణమే ఆయొక్క నిర్మాణాలను సైతం తొలగించి ఆదివాసుల చట్టాలను పరిరక్షించే దిశగా జిల్లా కలెక్టర్ చొర్వ చూపాలని తుడుందెబ్బ డిమాండ్ చేస్తుంది కార్యక్రమం లో ఆగబోయిన రవి,రాష్ట్ర కో కన్వీనర్,కుంజ నర్సింగరావు,ఆదివాసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్,పులసం మునేష్ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,పూనెం సందీప్ కుమార్ మండల అధ్యక్షులు,మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ మండల ఉపాధ్యక్షులు,కల్తి నరేష్ ఆదివాసీ సేన జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలపై ప్రజా పోరాటాలు



**– సిపిఐ (ఎం) 9వ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**

**మరిపెడ,సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి) :**
మరిపెడ పట్టణ లో పేర్కపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మరిపెడ పట్టణం కేంద్రంలోని స్థానిక ఇందిరానగర్ లో సిపిఐ(ఎం) పట్టణ 9వ మహాసభ జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా అలవాల వీరయ్య, మండల కార్యదర్శి దుండి వీరన్నలు పాల్గొన్నారు. ఇందిరానగర్ లోని అరుణ ప్రతాకాన్ని ఎగరవేసి మహాసభను ప్రారంభించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ 2017 లో మేజర్ గ్రామపంచాయతీ నుండిమున్సిపాలిటీగా ఏర్పడిన మరిపెడ పట్టణం పెద్దగా పురోగతి సాధించింది ఏమీ లేదని వీరయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు ఆయా శాఖల నుండి సమగ్రంగా ఖర్చు చేయడం లేదని ఆరోపించారు.మైనార్టీ కాలనీ,హౌసింగ్ బోర్డు కాలనీ,ఇందిరానగర్ కాలనీ,సేవా నగర్, మరిపెడ విలేజ్ లాంటి ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.గిరిజన తండాలలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయన్నారు. అక్కడ అభివృద్ధి చేయకపోగా ప్రజలపై పన్నుల భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు.పట్టణంలో జరిగిన కొన్ని అభివృద్ధి పనులు పూర్తి కాక పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అన్ని వార్డులలో సమగ్రంగా సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ (ఎం) ప్రజా పోరాటాలు నిర్వహించనున్నట్లు వీరయ్య తెలిపారు. అంతేగాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, కొత్తపింఛన్లు మంజూరు చేయాలని. ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ఈ మాహాసభలో తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) మండల నాయకులు బాణాల రాజన్న, గుండగాని మధుసూదన్, పాల్వాయి దుర్గయ్య, పట్టణ నాయకులు తాటికొండ అనంతచారి, బాణాల ఎల్లయ్య,అలవాల మస్తాన్,దొంతు సోమన్న,బాణాల శైలజ,దొంతు మమత, పాల్వాయి ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.




**-టౌన్ శాఖ కార్యదర్శిగా దొంతు సోమన్న**

మరిపెడ మహబూబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా) సిపిఐ(ఎం)టౌన్ శాఖ కార్యదర్శిగా దొంతు సోమన్న నూతనంగా ఎన్నికయ్యారు.2009 నుండి పార్టీ సభ్యుడిగా అనేక ప్రజా పోరాటాలను పాల్గొంటున్న దొంతు సోమన్న నూతనంగా ఏర్పడిన కమిటీ కార్యదర్శిగాఎన్నుకున్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో నూతన కమిటీని నియమించింది.కమిటీ సభ్యులుగా పాల్వాయి దుర్గయ్య,తాటికొండ అనంతచారి,దొంతు మమత,బాణాల ఎల్లయ్య, శైలజ, అలవాల మస్తాన్, పాల్వాయి ఎల్లమ్మ, భూక్యా చంద్రు నాయక్,అలవాల ఏకమ్మ,పాల్వా ఎల్లమ్మ తదితరులు ఉన్నారు

# దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**ఏటూరునాగారం, సెప్టెంబర్22,(ప్రజా జ్యోతి) :**
ఏటూరునాగారం మండల కేంద్రంలో, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ నిర్మాణ ప్రాంగణంలో, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు,ఆదివారం ఆలయ ప్రాంగణంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. అక్టోబర్ మూడు నుండి పద మూడో తేదీ వరకు ,అమ్మవారు తొమ్మిది రోజులు, రోజు కొక్క అవతారం లో పూజలు నిర్వహిస్తామని,అనేక కార్యక్రమాలు వుంటాయని, ఉత్సవ కమిటీ సభ్యులు విలేకరుల కు ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముక్కెర భిక్షపతి, చెల్పూరి రామనాథం, ఉట్నూరి రాంబాబు, వెలకుర్తి లక్ష్మణాచారి, పాలకుర్తి శ్యామ్, గంజి రమేష్,మహిళలు శిరీష, సుజాత, లావణ్య, ప్రసన్న, సరిత తో పాటు,విగ్రహ దాత పాలకుర్తి శ్రీనివాస్ దంపతులు, స్టార్ యూత్ కమిటీ సభ్యులు కరుణాకర్, ప్రశాంత్, నరేష్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కేవులా నాయక్ అందరికీ ఆదర్శం.

**-మహబూబాద్ ఎంపీ. బలరాం నాయక్.**



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**
కేవ్లా నాయక్ అందరికీ ఆదర్శమని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు.ఆదివారం రాయపర్తి మండలము లోని ఊకళ్ళు శివారు బాలాజీ తండాలో మాజీ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి కెవ్లా నాయక్ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవ్లా నాయక్ 105 సంవత్సరాలు జీవించి తన కుటుంబ సభ్యులను అందరిని కూడా ఉన్నత విద్యలు చదివించి ప్రయోజకులను చేసిన. ఆదర్శవంతుడు అయ్యాడని అన్నారు. తన మామ కేవ్లా నాయక్ కు ఆరుగురు కొడుకులు ముగ్గురు కూతుళ్లు ఉన్నారని అన్నారు. అందరు కూడా ఉన్నతంగా చదివి ఉన్నత స్థాయిలో ఉన్న వారేనని అన్నారు. ఆయన కుటుంబానికి ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఆ భగవంతుని కృపతో కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లయ్య నాయక్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్, ఎల్. హెచ్. పి .ఎస్ భానోత్ సునీల్ నాయక్, ఆంగోత్రి వినోద్ లోక్ నాయక్, అరుణ్ నాయక్ ,ఈశ్వర్ సింగ్ నాయక్, శీను నాయక్, సింగులాల్ ,రాజు నాయక్, ప్రేమ నాయక్ ,వెంకట్ నాయక్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కీవులానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**
మహా బాబా బాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి.రాయపర్తి మండలం, ఊకల్ గ్రామం,బాలాజీ తండా గ్రామంలోమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవుల నాయక్ శనివారం ఆనారోగ్యంతో మరణించగా,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రేడ్డి.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి , విజయ్ పాల్ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ హనుమా మరియు మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 21 వేల రూపాయల విరాళం.

**-ఎస్ ఆర్ ఆర్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి.**



**రేపటి మండలం సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**
చెడుపై మంచి గెలుపునకు ప్రతీకయే విజయదశమి.దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్–అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగానే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను దేశ ప్రజలందరూ జరుపుకుంటారని..అలాంటి పండుగను భక్తి శ్రద్ధలతోసహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని ఎస్. ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రాయపర్తి మండలం కొండూరు, కాట్రపల్లి గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కోసం 21,000/– రూపాయలను నిర్వాహకులకు రాళంగా అందించారు.అనారోగ్యంతో బాధపడుతున్న సౌజన్య కు మరో వ్యక్తికి కలిపి 6,000/– రూపాయల ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఈ మధ్య కాలంలో తమ ఫౌండేషన్ కార్యకలాపాలు విస్తృతమైన వేళ సామాజిక మాధ్యమాల్లో కొంత గందరగోళ మెసేజ్ లు ప్రచారంలో ఉన్నాయని.. ప్రజలకు సేవ చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని.. రాజకీయాలు ఒక్కటే మార్గం కాదని అన్నారు. రాజకీయాల ద్వారా మరింత సేవ చేయగలుగుతానని భావించినప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి వస్తానని అప్పటిదాకా సోషల్ మీడియా గందరగోళ మెసేజ్ లు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎన్ .ఎస్ .యు పి .హెచ్ .ఐ వల్లాల సుధాకర్, క్యూ న్యూస్ రిపోర్టర్ వేణు,కేశవరెడ్డి, దుర్గ మాత కమిటీ సభ్యులు కాట్రపల్లి విక్టరీ యూత్ అధ్యక్షులు గిర్క సురేష్, బిక్షపతి యూత్ సభ్యులు మధు అశోక్ ప్రసాద్ గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ప్రొఫెసర్ కోదండరాం రాక

-జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**

తెలంగాణ ఉద్యమ రథసారథి ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం నేడు మండలం కు వస్తున్నట్లు జెఎసి చైర్మన్ డేగల సారయ్య తెలిపారు. ఆదివారం సారయ్య ఒక ప్రకటనలో పేర్కొంటూ మండలంలోని కొత్తకొండ వీరభద్ర దేవస్థానానికి ఉదయం 8 గంటలకు వస్తున్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఇనుప రాతి గుట్టల పరిరక్షణ యాత్ర సందర్భంగా వీరభద్ర దేవస్థానం ఆలయానికి వచ్చిన ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ రాష్ట్ర సిద్ధించాలని ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలని వేదమూర్తుల, ఉద్యమకారుల సమక్షంలో ముడుపు కట్టాడు అట్టి ముడుపు విప్పడం కోసం ఎమ్మెల్సీ అయిన సందర్భంగా దేవస్థానానికి వస్తున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఉద్యమకారులందరూ హాజరై స్వాగతం తెలుపవలసిందిగా కోరారు.తెలంగాణ ఉద్యమ సమయంలో భీమదేవరపల్లి మండల జేఏసీ డ్యాగల సారయ్య ఆధ్వర్యంలో వివిధ రూపాలలో కార్యక్రమాలు చేసి అతిపెద్ద తెలంగాణ స్థూపం కట్టించిన చరిత్ర ఉంది కాబట్టి హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఆచార్య కోదండరాం ఉద్యమకారులను వీరభద్ర దేవస్థానం లో కలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, నియోజకవర్గం కో.కన్వీనర్లు చెప్యాల ప్రభాకర్, చెప్యాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూతనిచ్చే స్నేహం సమాజానికి హితం

-స్నేహితునికి కుటుంబానికి చేయూత

-రూ.20,000లు ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు



**నర్సింహులపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

10వ తరగతి 2002-2003బ్యాచ్ కు చెందిన స్నేహితులు తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు స్థానిక నరసింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన దారం ఉప్పలయ్య అకాల మరణం చెందడంతో అతని కుటుంబం అనాధల మిగిలిపోయింది అందుకు చెల్లించి పోయిన తన చిన్ననాటి మిత్రులందరు అండగా నిలిచేందుకు వారి వంతుగా ఉప్పలయ్య భార్యకి రూ.20వేల ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు బండి రమేష్,బీనపల్లి రమేష్,కోడి సంపత్, దర్పారపు బాబు,భూక్య రవి,జి.రవి,బోర్ రాజు,లింగన్న, డప్పుకాటి అశోక్,గాజుల సతీష్,ముక్కెర కొమురయ్య,పొడుపు గంటి రామాచారి,బొల్లోజు శేషు కుమార్ ఉన్నారు.

# ఘనంగా ప్రజా గ్రంథాలయ దశాబ్ది ఉత్సవాలు





-ప్రజా గ్రంథాలయం విద్యార్థులకు వరం లాంటిది

-సీఎం ఓ ఎస్ డి శ్రీనివాస్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**

పుస్తక పఠనం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్? రియాజ్? అన్నారు.ఆదివారం నాడు ములుకనూర్?లో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ అధ్యక్షతన ప్రజాగ్రంథాలయ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిఎం ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్?తో పాల్గొన్నారు.ఈ సందర్బముగా రియాజ్? మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి గ్రామంలో ఉంటే ఆ గ్రామాల్లో ఉజ్వలమైన భవిష్యత్త్?ఏర్పాటుచేసుకోనిఅభివృద్ధి పరుగులుతీస్తుందన్నారు.అనంతరం సిఎం ఓఎస్?డి వేముల శ్రీనివాస్? మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్దులకు కోసం పదేళ్ళ క్రితం ప్రారంభించిన ప్రజాగ్రంథాలయం ఈ రోజు వందలాది విద్యార్దులకు వరంగా మారిందన్నారు. గ్రంథాలయాన్ని గ్రామీణ విద్యార్థులు ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఉన్నత చదువులకు శిక్షణ పొందాలన్నారు.ఈ సందర్బముగా 2023 కథల పోటీల విజేతలకు బహుతమతులందించారు. అదేవిధంగా కోడూరి రాజయ్య స్మారక పోటీల విజేతలైన పివి గురుకుల పాఠశాల,ఎల్కతుర్తి గురుకుల పాఠశాల విద్యార్దులను అతిథులు ఘనంగా సన్మానించారు.రెడ్? క్రాస్? సోసైటీ వైస్ చైర్మెన్? పెద్ది వెంకటనారాయణ సివిల్స్?కు సంబంధించిన బుక్స్?అందించారు.ఈకార్యక్రమంలోమాజీఎమ్మెల్యే ఎ.ప్రవీణ్?రెడ్డి,,మాజీ సర్పంచ్? మాడుగుల కోంరయ్య,నిర్వహాకులు గొల్లపల్లిలక్ష్మయ్య,కోడూరిసుగుణాకర్?,మూలశ్రీనివాస్?,డాక్టర్?తిరుపతి ,పల్లాప్రమోద్?రెడ్డి,తాళ్ళ వీరేశం,సుద్దాల సంపత్?,చోల్లేటి సంపత్?తో పాటు కవులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వచ్చిన జాడలేని బీజేపీ సీనియర్ నాయకులు

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏకపక్ష వైఖరే ఇందుకు కారణమా..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి) :**



మహబూబాబాద్ జిల్లాలోని భాజపా ప్రధాన కార్యాలయంలో ఆదివారం రోజు జిల్లా అధ్యక్షుడు వైవి రావు అధ్యక్షతన కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డైరీ మరియు మైనారిటీ శాఖల మంత్రి జార్జి కురియన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి భారత్ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉందని 2047 కు భారత్ అభివృద్ధి చెందిన దేశాలలో కీలకంగా మారనుందని ఇది బీజేపీ పార్టీ వలనే సాధ్యమని తెలియజేస్తూ ప్రపంచంలో చైనా కమ్యూనిస్టు పార్టీ తర్వాత అత్యంత సభ్యత్వాలు ఉన్న పార్టీ బీజేపీ అని ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి ప్రపంచంలో 5 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని 2047 వరకు అభివృద్ధి చెందిన దేశాల నడుమ నిలువనుందని కురియన్ తెలియజేశారు. తెలంగాణలో బీజేపీ 50 లక్షల సభ్యత్వాలను ప్రణాళిక ప్రకారం చేయబోతున్నట్లు ప్రతి బూత్ లోనూ 250 పై చిలుకు సభ్యత్వాలను నమోదుచేసి పార్టీ క్యాడర్ ను మెరుగుపరచుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన ప్రధాన ధ్యేయంగా బీజేపీ పార్టి పనిచేస్తుందని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, అంగన్వాడి సర్వీసెస్ (ఐసిడిఎస్), ఖేలో ఇండియా, రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్,ముద్ర లోన్స్ ఇలాంటి పథకాల ద్వారా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలను అందిస్తూ ముందుకుపోతుందని అయన వెల్లడించారు. కేంద్ర మంత్రి ఆగమన సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో కనీసం 100 మంది కూడా హాజరుకాక పోవడం జిల్లా అధ్యక్షుడికి కార్యవర్గ సభ్యులకు మధ్య ఉన్న విభేదాలను అర్థం చేసుకోవచ్చని బీజేపీ నేతలే చెప్పుకుంటున్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి పదిమంది సభ్యులు వచ్చినా 200 మంది సుమారుగా అయ్యేవారని కానీ అధ్యక్షుడు ఏక పక్ష నిర్ణయాల వల్ల ఎవ్వరూ ఏమీ చేయాలో అర్థం కాకుండా వుందని బీజేపీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి సీతారాం నాయక్ యాప సీతయ్య సురేందర్, ఇందు భారతి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నేతలు, సభ్యులు హజరుకాక పోగా పార్లమెంట్ కన్వీనర్ ఉన్న సతీష్ కూడా సభా ప్రాంగణంలో కనిపించక పోవడం కొసమెరుపు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి జార్జి కురియన్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం కేంద్ర మత్స్యకార,పశుసంవర్ధక పాడి పరిశ్రమ మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ దర్శించుకోవడానికి వచ్చారు.ఈ సందర్భంగా మంత్రిని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేపించారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. అనంతరం రామప్ప దేవాలయ గైడ్ విజయ్ ఆలయ ప్రతిష్ట గురించి మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ గార్డెన్ కు బయలుదేరి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మ రావు,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,బిజెపి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం,బిజెపి నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

**-సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**

**తొర్రూరు, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :**



ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సూచికగా పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ మహాసభ కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత ల అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీ గాలికి వదిలేసారని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర హామీని తక్షణమే అమలు చేయాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇవ్వాలని అలాగే ఉపాధి కూలీలకు రోజు వేతనం 400, పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. పట్టణ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని రెండు శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మొదటి శాఖ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాస్ రెండవ శాఖ కార్యదర్శిగా బొల్లం మమతలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల నాయకులు మర్క సాంబయ్య, డొనుక దర్గయ్య, ఉమ్మ గాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, పొడగంటి ఎల్లమ్మ, పల్లె వెంకటేశ్వర్లు, జిగిజర్ల శ్రీను, యనమల క్రాంతి కుమార్, కిన్నెర నగేష్, రామకృష్ణ, నవీన్ బాబు, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం విలేజ్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కేసముద్రం ,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి ):**

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నూతన విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక జరిగింది. ఈసందర్భంగాఅధ్యక్షులుగాఆరెందులకుమారస్వామి,ఉపాధ్యక్షులుగా..బొల్లోజు నరసింహ చారి,కందాల ఆదర్శ చార్యులు, ప్రధాన కార్యదర్శిగా..తుమ్మనపల్లి జితేందర్ రావు,కోశాధికారిగా బొల్లోజు రమేష్,గౌరవ అధ్యక్షులుగా ఉల్లి వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులుగా బొల్లోజు వెంకటేశ్వర్లు,కమిటీసభ్యుల ఎన్నుకో బడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్నందుకు విశ్వబ్రాహ్మణ కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి..

**– మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**హన్మకొండ, సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**



నేడు భావన ఇతర నిర్మాణ రంగా కార్మికులతో కలిసి హైదరాబాద్ లేబర్ కమిషన్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు కదిలి రావాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ , బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం వడ్డేపల్లిలోని తన సగృహంలో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలుపనున్నట్లు తెలిపారు.భవన నిర్మాణ రంగ కార్మికుల డిమాండ్స్ న్యాయమైనవి అని అన్నారు.ఎభవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలి, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలి, బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్ళించరాదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన1 లక్ష మోటారు సైకిల్స్ ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన కార్మిక భవనాల స్థలాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు, గృహవసతి, కార్మిక అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న వేలాది క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ. డి సి ఎల్ .జూనియర్ అసిస్టెంట్. పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణ లపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు, టీ బీ ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు ఇంజాల మల్లేశం, నాయిని రవి ,తేలు సారంగపాణి, పాలడుగుల శివకుమార్, సిరికొండ బిక్షపతి, పానుగంటి కొండన్న, ప్రసాద్, చార్లెస్ బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి..

**– ఎస్సై రాజకుమార్**

**హన్మకొండ, సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**



లోక్ అదాలథ్ ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజకుమార్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో గట్టు పంచాయతీలు, సివిల్ పంచాయతీలు, కేసులు అయిన వారు ఈనెల 23 నుండి 28 వరకు లోక్ అదాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో ఇరుపక్షాలు రాజీ పడితే కేసు కొట్టివేస్తారన్నారు. గ్రామాల్లో కక్షలు లేకుండా ప్రజలు సామరస్యంగా ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని మైనర్ డ్రైవింగ్ కేస్ లలో వాహనం సీజ్ చేయబడితే నేటి నుండి 28 వరకు వరంగల్ 2 క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" ఉంటుంది అని తెలిపారు. ఏమైనా కేసులు ఉంటే కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడుతాయి అని తెలిపారు.లోక్ అదాలథ్ కు హాజరయ్యే డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు ఆధార్ కార్డ్ మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు బర్త్ సర్టిఫికెట్, లేక పదవ తరగతి మెమో తీసుకుని రావాలి అన్నారు.ఈ "లోక్ దాలత్" లో తక్కువ జరిమానా తో క్లోజ్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

## హనుమకొండలో ఎస్ఎస్ ప్లానర్ నూతన కార్యాలయం...

**-ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి.**

ఎస్ఎస్ ప్లానర్ అండ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ నూతన బ్రాంచ్ ని ఆదివారం హనుమకొండ పట్టణంలోని యాదవ నగర్ లో ఎస్ ఎస్ ప్లానర్ యజమాని దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పరకాలలో సక్సెస్ సాధించినట్లే హనుమకొండలో నూతన బ్రాంచ్ ప్రారంభించిన యజమాన్యం మంచి సక్సెస్ ను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, పోపా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పరకాల నియోజకవర్గ రేషన్ డీలర్లు.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లకు ఐదు వేల గౌరవ వేతనం అందించే విధంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలను తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా సహకారం అందించాలని కోరుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం పరిధిలో గల ఆత్మకూరు, దామెర, గీసుకొండ, పరకాల, సంగెం, నడికూడ మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వాణి రాజు, పోచయ్య, శంకర్ రావు, రాజేందర్ రెడ్డి, ఉమెందర్ గౌడ్, సర్వేశ్వం లు పాల్గొన్నారు.

# వన్నాలను పరామర్శించిన కేంద్ర మంత్రి జార్జ్ కురియన్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :**

వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములును ఫిషరీస్,పశుసంవర్ధక,పాడి పరిశ్రమ, మైనారిటీ శాఖల కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ఆదివారం పరామర్శించారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ పర్యటించిన జార్జ్ కురియన్ హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలోని వన్నాల శ్రీరాములు స్వగృహంలో పరామర్శించారు.

# బండి సంజయ్ కుమార్ కు స్వాగతం పలికిన విజయ చందర్ రెడ్డి.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి.**



కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ మహాదేవపూర్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వెళుతుండగా గూడెప్పాడు సర్కిల్ వద్ద స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో సదానందం, ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి , భయ్యా పైడి కళ్యాణ్, కసగాని రాజ్ కుమార్ , పెండ్యాల సునీల్ రెడ్డి , రెమిడి కార్తీక్ రెడ్డి , బలభద్ర సాయిరాం, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి , కండకట్ల దిలీప్, పొడాల మధుకర్, గండు అన్వేష్, గండు ముఖేష్ , గండు పరశురాం, చెల్పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా నగర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కేంద్ర మంత్రి జార్జ్ కురియన్

**హన్మకొండ, సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**



బిజెపి సంస్థాగత పర్యటనలో భాగంగా హనుమకొండ జిల్లా పర్యటనలో ఉన్న కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, ఫిషరీస్, మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జ్ కురియన్ ఆదివారం ఉదయం కాజీపేట ఫాతిమా నగర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. భారతీయ రోమన్ కాథలిక్ పీఠాధిపతి, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల చర్చ్ ఫాదర్ కాసు మార్రెడ్డి, కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ని శాలువతో సత్కరించారు.చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దయాసాగర్, సెక్రటరీ టామీ, కౌన్సిల్ సభ్యులు కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ని ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, కందగట్ల సత్యనారయణ, తోపుచేర్ల మధుసూదన్ రావు, గాదె రాంబాబు, మామిడాల నరేందర్, బండి భాస్కర్, బత్తుల వినయ్, జన్ను మధు, చర్చ్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఉన్న బినామీల్లో సృజన్ రెడ్డి ఒక్కరు...

**- రేవంత్ రెడ్డి పై కావాలని తప్పుడు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు..**

**- టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**

**హన్మకొండ, సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**



కేటీఆర్ కు ఉన్న బినామీర్లో సృజన్ రెడ్డి ఉన్న విషయం వాస్తవం కాదా తెలంగాణ ప్రజలందరికీ తెలిసిన విషయమే కదా అని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఎద్దేవ చేశారు. ఆదివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ మాట్లాడతు టెండర్లలో సృజన్ రెడ్డి కంపెనీకి టెండర్ వచ్చిందని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు అయితే టెండర్లు పిలిచినప్పుడు ఆర్థికంగా సాంకేతికంగా అనుభవం ఉన్న కంపెనీలు టెండర్లలో పాల్గొంటాయి కదా స్టార్ టాప్ కంపెనీలు ఆర్థికంగా ఉండి సాంకేతిక అనుభవము లేని కారణంగా సాంకేతికంగా అనుభవం కలిగిన కంపెనీలతో జాయింట్ వెంచర్ పెట్టుకొని టెండర్ల లో పాల్గొంటారు అనే సంగతి కేటీఆర్ కు తెలియదా కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ ను హెచ్చరిస్తున్నాం అన్నారు. కేటీఆర్ గుర్తుంచుకో అవినీతి నిరోధక చట్టం, సెక్షన్లు అని పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావు ఆ సెక్షన్లన్నీ మీకు మీ కుటుంబానికి వర్తిస్తాయి. మిమ్మల్ని ప్రాసిక్యూట్ చేసే రోజు దగ్గర్లోనే ఉంది.కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని భూములను కన్వర్షన్ చేశారు అన్నారు. ఎన్ని బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారో అందరికీ తెలుసు ఈ అనుమతుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో, మీ కుటుంబం ఎంత అవినీతికి పాల్పడిందో చెప్పాలంటే.. "రాస్తే రామాయణం వింటే మహాభారతం అంత కథ ఉంది" బీఆర్ఎస్ పాలనలో మీరు దేవుళ్లను కూడా వదిలిపెట్టలేదు కదావెయ్యి కోట్ల రూపాయల యాదాద్రి పునర్నిర్మాణ పనులను ఏఅనుభవం లేని సినిమా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో జరిపించింది మీరే కదా అన్నారు. మల్టీ నేషనల్ కంపెనీ ఆర్కిటెక్ట్ నిపుణులతో యాదాద్రి పనులు చేయాల్సి ఉండగాచిన జీయర్ స్వామి కళ్లల్లో ఆనందం కోసమే ఆనందసాయికి అప్పజెప్పారు కదా అందులో మీరెంత తిన్నారు. పైగా అతనికి మీరు 30 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారని మేం ప్రశ్నిస్తున్నాం.యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి మేం కోరుతున్నాం. మీ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే అవినీతి నిరోధక చట్టం కింద మీ చెల్లెలు ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లింది నిజం కాదా? బీజేపీ - బిఆర్ఎస్ రహస్య మిత్రులు అనడానికి కవితకు బెయిల్ రావడమే నిదర్శనంగతంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యసభలో అవసరమున్న బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా? అని అడుగుతున్నాం. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోం మీకు చేతనైతే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలే తప్ప.. సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలతో రాజకీయ పబ్బం గడుపుతామంటే ఇకపై నడవదని హెచ్చరిస్తున్నాం. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమగ్ర విచారణ జరిపి ప్రజల ముందు వాస్తవాలను ఉంచాలని మేం కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో దేవేందర్, నిఖిల్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిర్ర వీరస్వామి

**లింగాల గణపురం, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):**

మండలంలోని కుందారం గ్రామానికి చెందిన చిర్ర వీరస్వామిని జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కిష్టయ్య, (రాజ్యసభ సభ్యులు),రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ నియామక పత్రాన్ని హైదరాబాదులోని బీసీ సంక్షేమ సంఘం భవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా చిర్ర వీరస్వామి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, బీసీల హక్కులు, రిజర్వేషన్లపై నిరంతరం పోరాడుతామని రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లు పెంచాలని అనంతరం స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే ఆర్. కిష్టయ్య బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా కార్యదర్శి గుర్రాల సురేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్, మారబోయిన శ్రీనివాస్, నిమ్మల కుమార్, దామెర సుమన్, మైపాల్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# గుప్తనిధుల కోసం రామప్ప గొల్లాలగుడిలోని శిల్పాలు ధ్వంసం





- దేవాలయంపై కప్పు పగలగొట్టి లోపలికి చొరబడిన దుండగులు
- ఆలయం లోపల శివలింగంను పెకిలించిన వైనం
- రామప్ప దేవాలయం ఉప ఆలయాలకు కరువైన రక్షణ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

రెండు తెలుగు రాష్ట్రాలలో ఏకైక యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిధిలోని ఉప ఆలయమైన గొల్లాల గుడి గుప్తనిధుల కోసం గుర్తు తెలియని దుండగుల చేతిలో ధ్వంసం అయింది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం మధ్యాహ్నం పురావస్తు శాఖ సిబ్బంది గొల్లాల గుడి దేవాలయం శుభ్రం చేయడానికి వెళ్ళగా దేవాలయం పైకప్పు తీసి కిందపడేసి నిచ్చెన ద్వారా దుండగులు లోపలికి దూరినట్లు తెలుస్తోంది. దేవాలయం లోపల శివలింగంతో పాటు శిల్పాలను దుండగులు పడగొట్టారు.గుర్తు తెలియని దుండగులు దేవాలయం లోపల పువ్వు ఆకారంలో ఉన్న శిల్పాన్ని పగలగొట్టి పక్కకు పడేశారు.దాని కింద గుప్తనిధులు ఉన్నాయనే అనుమానంతో పగలగొట్టినట్లు తెలుస్తుంది. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న గొల్లాల గుడి శిథిలావస్థలో ఉండగా కేంద్ర ప్రభుత్వ నిధులతో రెండు సంవత్సరాల క్రితం దేవాలయంలోని శిల్పాలతో పాటు శివలింగం పునరుద్ధరణ చేశారు. దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసి గేటుకు తాళం వేసి ఉంచుతున్నారు.ఆలయంధూపదీపనైవేద్యం లేనప్పటికీ ఆలయం చుట్టూ పిచ్చిమొక్కలు తొలగించి వచ్చే భక్తులు దర్శించుకునేలా ఏర్పాటు చేశారు.కానీ దేవాలయం భక్తుల దర్శనానికి పురవస్తు శాఖ వారు మాత్రం అనుమతించడం లేదు. పురావస్తు శాఖ అధికారులు దేవాలయంకు రక్షణ కల్పించడంలో విఫలమైనట్లు విమర్శలు వస్తున్నాయి.యునెస్కో గుర్తింపు పొంది



రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా పేరెందిన ప్రముఖ శైవ క్షేత్రంగా రామప్ప దేవాలయం విరాజిల్లుతుంది.దాన్ని కాపాడుకుంటూ రక్షించుకోవాల్సిన బాధ్యత పురావస్తు శాఖ అధికారులపై ఉన్నదని, దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.ఇట్టి విషయంపై వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ ను సంప్రదించగా పురావస్తు శాఖ సిబ్బంది ఆదివారం సాయంత్రం వచ్చి దరఖాస్తు ఇచ్చారని,దర్యాప్తు చేసి దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

# బిజెపి ములుగు జిల్లా సభ్యత్వ నమోదు సమావేశం

- హాజరైన కేంద్ర మంత్రి జార్జి కురియన్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**




ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల బిజెపి సభ్యత్వ నమోదు సమావేశం జరిగింది.బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎ.నిషిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మత్స్యకార,పశుసంవర్ధక, పాడి పరిశ్రమ,మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ..సభ్యత్వ నమోదు కార్యక్రమం బూత్ స్థాయికి తీసుకెల్లి వేగవంతం చేసి సభ్యత్వాల నమోదు సేకరించాలని,సభ్యత్వ నమోదు ఒక వేడుక లాగా ప్రతి ఇంటికి వెళ్ళి సభ్యత్వాలు సేకరించాలని సూచించారు.ప్రతి బూత్ లో కనీసం 200 సభ్యత్వాలు విధిగా సేకరించి ములుగు, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో మొదటి స్థానంలో ఉండాలని కోరారు.ప్రతి నాయకుడు తమ బూత్ లో సభ్యత్వం సేకరించాలని,నరేంద్రమోడీ పథకాలు జన్ ధన్ యోజన,పిఎం కిసాన్, అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ మోడీ కుటుంబ సభ్యులుగా చేరాలని, ఇంటింటా సభ్యత్వం చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని,ఈ సమయంలో రాబోయే స్థానిక ఎన్నికలు,తెలంగాణ లో అధికార దిశగా ముందుకు పోవడానికి సభ్యత్వ నమోదు మంచి అవకాశమన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు రాష్ట్ర సహ ప్రముఖ్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు,జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, గోలి మధుసూదన్,జిల్లా సభ్యత్వ ప్రభారి రాజు,రాజవర్ధన్ రెడ్డి,చింతలపూడి భాస్కర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ మండల లవణ్ జన్నుమొగిలి,రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, భర్తాపురం నరేశ్,నియోజక వర్గ కన్వీనర్ జాడి వెంకట్, ఉపాధ్యక్షులు రవిందర్ రెడ్డి, జినుకల కృష్ణాకర్ రావు, కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, రుద్రారపు సురేశ్,గంగిశెట్టి రాజ్ కుమార్,సూర్యదేవర విశ్వ నాథ్,నామవరపు విజయలక్ష్మి, గండెపల్లి సత్యం,గాదం కుమార్, పైడాకుల మల్లేశ్,మార్క సతీష్, గాడిచెర్ల రాజశేఖర్,మురళి, వెంకన్న,సదానందం,మహేందర్, మండల సభ్యత్వ ప్రముఖ్ లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :**

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ సోదరుడు రవికుమార్ అనారోగ్యంతో శనివారం మృతి చెందడం జరిగింది. ఆదివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి నన్నపనేని నరేందర్ ను పమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, దోనికేల మల్లయ్య, జున్న రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరం

-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగార రమేష్



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారంపాలకుర్తి మండలంలోని దర్ద పల్లి గ్రామశాఖమహాసభమూస్కు ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది మహాసభల ప్రారంభసూచికంగా సిపిఎం పథకాని ఆవిష్కరించారు అనంతరం జరిగిన మహాసభలో రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం నికారంగా పోరాటాలు చేస్తుంది సిపిఎం మాత్రమే అని అన్నారు.సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి గారి అకాల మరణం ప్రపంచ కమ్యూనిస్టు వ్యవస్థకు లోటు అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాల అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని ప్రమాదకరంలోకి తీసుకుపోతుందని అన్నారు. ప్రపంచ దేశాల కమ్యూనిస్టులపై ఎంతో అవి నా బావ సంబంధం సీతారం ఏచూరి కి మాత్రమే ఉందన్నారు. బిజెపి పాలనతో ప్రమాదంలో ఉన్న దేశానికి సీతారం ఏచూరి మరణం కూడా తీరని లోటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని ప్రకటించారని.రుణమాఫీ కాని రైతులు ఎంతోమంది ఉన్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే పేద ప్రజలకు ఉపయోగపడే చట్టాలు విధానాలు అమలు చేస్తాయని. బిజెపి తీసుకు వచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా కొన్ని నెలల పాటు రైతులు ఢిల్లీలో ఆందోళన చేసి విజయం సాధించారని రైతుల సుదీర్ఘ పోరాటాలు మిగతా సంఘాల వారు ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, గ్రామ నాయకులు వేల్పుల కుమార్, వేల్పుల కొమరయ్య, వేల్పుల దామోదర్, తోటరాజు, వేల్పుల సాంబాజి, మోకాటి యుగంధర్, నిమ్మల పెద్దపురం, గూడ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ములుగు మండల కమిటి ఎన్నిక సమావేశం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆదివారం రజక సంఘం జిల్లా సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ములుగు మండల కమిటి ఎన్నికల సమావేశం జిల్లా నాయకుడు నేరెళ్ల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడారు.తన సామాజిక వర్గం ఆత్మ బంధువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని,ఒంటరి పోరాటాలు కాకుండా సమిష్టిగా ఏదైనా సాధించవచ్చని అన్నారు. కులం ఐక్యత,అభివృద్ధి కోసం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షుడిగా ఎన్నిండ్ల మహేందర్ ను, ములుగు మండల కమిటి కార్యవర్గాన్నిఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు నగరపు రమేష్, జాలిగపు శ్రీనివాస్,గుమ్మడి వల్లి లక్ష్మణ్,పావురాల బిక్షపతి, పరికిరాల రవి,నాంపల్లి స్వామి, గూడెల్లి ఓదెలు,సంగ రంజిత్, చాపర్తి రాజు,సీనియర్ నాయకులు వడ్డెపల్లి సారంగ పాణి,కత్తెరపెల్లి భాస్కర్,వైనాల సదానందం ములుగు మండలం నుండి సుమారు 150 మంది రజకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలి



**పాలకుర్తి సెప్టెంబర్22( ప్రజా జ్యోతి ) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు గతలో పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లను వెంటనే విడుదల చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం టి పి టి ఎఫ్ నిర్వహించిన సమావేశంలో అశోక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు డి ఏ లు రాక ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావొస్తున్న డి ఏ లు చెల్లించలేదని,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ తీర్మానంలో శుక్రవారం బిల్లు ప్రవేశ పెట్టకపోవడం ఉద్యోగులకు నిరాశ కలిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి డి ఏ లు చెల్లించాలని అన్నారు.

# దళితుల స్మశాన వాటికను కూల్చిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి**

**హన్మకొండ, సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):**

పెద్దమ్మ గడ్డలోని దళితుల స్మశాన వాటిక ను గోరిలను కూల్చిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు.ఆదివారం స్మశాన వాటికలో గోరీలను సమాధులను బుల్లోజర్ తో కూల్చిన స్థలాన్ని నార్త్ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో రోజురోజుకు భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూన్నారు.1971 నల్లెల కట్టయ్య తన చెందిన భూమిని నాలుగు ఎకరాలు రాసి ఇచ్చారు అప్పటినుండి దళితులు ఎవరు మరణించిన ఈ స్థలంలోనే సమాధులు గోరీలు కడుతున్నారు. దీని మీద కన్నుబడ్డ కిషన్ రాజ్ ప్రభాకర్ జ్యోతి తదితరులు కలిసి దొంగ కాగితాలు సృష్టించి ఈ భూమి తనదని కోర్టులో కేసు వేసి ఇప్పుడు పెద్దమ్మగడ్డ చెందిన దళితుల సమాధులను గోరీలను బుల్లోజర్ తో నేలమట్టం చేసి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాళ్లను కూల్చడం అత్యంత ఏమైనా చర్య అని ఆయన అభివర్ణించారు తక్షణమే వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి



కఠినంగా శిక్షించాలని ఈ స్మశాన వాటిక కాంపౌండ్ వాళ్లను నిర్మించి ఆ భూమిని రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నార్త్ మండల కమిటీ కార్యదర్శి గాదే రమేష్, మండల నాయకులు మంద మల్లేశం, బొట్ల.కుమారస్వామి, స్వయంకృషి మహిళా సంఘం నాయకులు తీగల శోభ, భాగ్యమ్మ, రాధ, సుచరిత, అనిత, సిపిఎం నాయకులు స్వప్న తార, నవీన్, రవి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బండి సంజయ్ పర్యటన






**–ఇటీవల మరణించిన రాజేందర్ కుటుంబాన్ని పరామర్శ**

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పర్యటించారు. బండి సంజయ్ రాకతో మహదేవపూర్ బిజెపి శ్రేణులు ర్యాలీగా వెళ్లి స్వాగతం పలికారు.అంతరం మండల కేంద్రంలోని రామాలయం ఆలయాన్ని సందర్శించి రామాలయం నిర్మాణం పై పలు చూశాను చేశారు. అనంతరం బీజేపీ కోసం పని చేసిన మహాదేవపూర్ బిజెపి మండల కార్యదర్శి మంథని రాజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని బిజెపి పార్టీకి తను చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఈ రోజూ వరకు మండల కేంద్రంలో బిజెపి పార్టీ పునాది మంథని రాజేందర్ అని కొనియాడారు. తాను బిజెపి సిద్ధాంతాన్ని నమ్మి చివరిదాకా బిజెపి పార్టీ కోసం పని చేస్తూ తనువు చాలించారంటే అది మన దేశం మీద ఉన్న ప్రేమ అనురాగం త్యాగమని కొనియాడారు.వారి కుటుంబాన్ని ఎప్పటికీ మర్చి పోయేది లేదని వారికి ఓదార్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లనా రెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 44 ఏళ్ల అపూర్వ కలయిక, ఆత్మీయ సమ్మేళనం.

**శాయంపేట సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**



44 ఏళ్ల క్రితం పాఠాలు చదివి, చదువు ముగించుకొని వెళ్లిపోయిన మిత్రులంతా ఆదివారం ఒకే వేదికగా కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979 - 80 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం శాయంపేటలోని ఎస్ వి కే కె ఫంక్షన్ హాలులో ఒకే వేదికగా కలుసుకున్నారు. ముందుగా తమతో పాటు చదువుకొని అమరులైన తోటి మిత్రులు, ఉపాధ్యాయుల కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులు వేముల ప్రతాపరెడ్డి, బేరి యాదగిరి, సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి లను పూలమాలలు, శాలువా, మెమొంటో, బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కన్వీనర్ కే. రవికుమార్, అంకేశ్వరపు సాంబయ్య, వేముల అశోక్ రెడ్డి, పున్నం వీరారెడ్డి, కుసుమ రాజేంద్రప్రసాద్, కందగట్ల రాజేందర్, కుసుమ అశోక్, పసునూటి రమేష్, పైడిమల్ల కోటి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.